




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఏప్రిల్ 19, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

## మాటల్లో కాదు చేతల్లో చూపండి

కంచ గచ్చిబౌలి భూముల అంశంపై విచారణ జరిపించండి

పర్యావరణ పరిరక్షణపై చిత్తశుద్ధి నిరూపించుకోండి

ప్రధాని మోదీకి కేటీఆర్ డిమాండ్



## 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురండి



న్యూఢిల్లీ: కర్ణాటక రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్యకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విన్నవించారు. ఈ మేరకు సిద్ధరామయ్యకు ఒక లేఖ రాశారు రాహుల్ గాంధీ. విద్యా వ్యవస్థలో కులం పేరుతో దూషణలకు చెక్ పడాలంటే ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలని, దీనిలో భాగంగా కర్ణాటకలో రోహిత్ వేముల పేరుతో ఒక చట్టాన్ని చేసి దాన్ని అమలు చేయాలని రాహుల్ కోరారు. రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ సైతం కుల వివక్షను ఎదుర్కోన్నారనే విషయాన్ని రాహుల్ ఇక్కడ ప్రస్తావించారు. ఆ సమయంలోనే కాదు.. నేటికీ ఇంకా కుల వివక్ష ఉందని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయాలని సిద్ధరామయ్యను కోరారు. ఈ చట్టం చేయడానికి సిద్ధరామయ్య అంగీక రించి అమలు చేస్తారని ఆశిస్తున్నట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఏ స్థాయిలో విద్యార్థి అయినా కుల వివక్షకు గురైతే అది నిజంగా సిగ్గు చేటన్నారు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీ కులాలు ఈ తరహా కుల వివక్షను ఎదుర్కోనే వారిలో ముందు వరసలో ఉన్నారన్నారు. ప్రధానంగా విద్యాస్థాయిలోనే ఈ కుల వివక్షకు గురి కావడం అధికంగా ఉందన్నారు. నవనా గరిక సమాజంలో ఇప్పటికే లక్షల మంది కుల వివక్ష బారిన పడుతున్నారన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న రోహిత్ వేముల అనే విద్యార్థి ఇక్కడ కులం పేరుతో హత్య చేయబడ్డాడని రాహుల్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రోహిత్ వేముల.. 2016లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. హెచ్‌సీయూ విద్యార్థి అయిన రోహిత్ వేముల.. వేధింపులు కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో ఆ సమయంలో దళిత సంఘాలు ఉద్యమించాయి.



## పెట్టుబడులు రూ.11,062 కోట్లు

- హైదరాబాద్‌లో రూ. 10,500 కోట్లతో 400 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ క్లస్టర్
- సంయుక్తంగా ఏర్పాటుకు ముందుకొచ్చిన దిగ్గజ సంస్థ ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్
- టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రభుత్వంతో కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం
- రుద్రారంలో తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ట్రాన్స్‌ఫార్మర్ల పరిశ్రమ విస్తరణ బాట
- రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం.. ప్రభుత్వంతో ఎంఓయూ

హైదరాబాద్: జపాన్ పర్యటనలో తెలంగాణ బృందం శుక్రవారం రూ. 11,062 కోట్ల భారీ పెట్టుబడులు సాధించింది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థ ఎన్‌టీటీ డేటాతోపాటు ఏఐ-ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్‌వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో రూ. 10,500 కోట్లతో 400 మెగావాట్ల ఏఐ డేటా సెం టర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. శుక్రవారం టోక్యోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం, ఆయా సంస్థల ప్రతినిధుల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బాజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా చైర్మన్ శరద్ సంఘీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టోక్యో హెడ్ క్వార్టర్స్‌గా కార్యకలాపాలు సాగిస్తున్న ఎన్‌టీటీ డేటా.. 50కిపైగా దేశాల్లో 1,93,000 మంది ఉద్యోగులతో ప్రపంచంలోని టాప్%-%3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఒకటిగా ఉంది. హైదరాబాద్‌లో నిర్మించబోయే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్ 25,000

(మిగతా 2వ పేజీలో)

## ఎలాన్ మస్క్ కు ప్రధాని మోదీ ఫోన్

సాంకేతికత, నూతన ఆవిష్కరణలపై సంభాషణ





న్యూఢిల్లీ: టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. ఇండియన్ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్‌లోకి త్వరలో టెస్లా అడుగుపెట్టబోతున్న నేపథ్యంతో వారిద్దరూ మాట్లాడుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. మస్క్, మోదీ పలు కీలక అంశాలపై చర్చించుకున్నట్లు సమాచారం. టెక్నాలజీ, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో భారత్, అమెరికా మధ్య పరస్పర సహకార మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. సాంకేతికత, నవీన ఆవిష్కరణల విషయంలో ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకొనేలా పటిష్ట వ్యూహంతో ముందుకెళ్లాలని ఉద్ఘాటించారు. మస్క్ తో సంభాషణ అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు.



## పేదోడి చుట్టమైన భూభారతి చట్టాన్ని తెచ్చాం

ప్రతి రైతుకూ భూధార్ నంబర్: మంత్రి పొంగులేటి

ములుగు, ఆదిలాబాద్ జిల్లాల్లో రెవెన్యూ సదస్సులు

హాజరైన మంత్రులు సీతక్క, సురేఖ, ఎమ్మెల్యేలు

## నక్సలిజం నిర్మూలనలో వెన్నెముక సీఆర్‌పీఎఫ్

::: హెూం మంత్రి అమిత్ షా వెల్లడి



నీముచ్/జైపూర్: 2026 మార్చి 31వ తేదీలోగా దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలనే లక్ష్యానికి కేంద్ర రిజర్వు పోలీస్ దళం(సీఆర్‌పీఎఫ్) వెన్నెముకగా ఉందని హెూం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్ 86వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మధ్యప్రదేశ్‌లోని నీముచ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. నేపాల్‌లోని పశుపతినాథ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వరకు వామపక్ష తీవ్రవాదాన్ని విస్తరింపజేయాలని లక్ష్యంగా పెట్టుకున్న నక్సలైట్లను ప్రస్తుతం దేశంలోని కేవలం 4 జిల్లాలకే పరిమితం చేయగలిగామన్నారు. దేశంలోని నక్సలిజం నిర్మూలనలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు(సీఏపీఎఫ్), సీఆర్‌పీఎఫ్ ముఖ్యంగా అందులోని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో 400కు పైగా శిబిరాలను ఏర్పాటు చేసుకుని సీఆర్‌పీఎఫ్ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగుతోందని

(మిగతా 2వ పేజీలో)



## మహిళాశక్తే తెలంగాణను నడిపిస్తది.. : కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 18 : రేపటి తెలంగాణ కోసం మహిళా నాయకత్వాన్ని సిద్ధం చేద్దామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. మహిళల్లో నాయకత్వ పటిమను పెంపొందించి.. తెలంగాణ భవిష్యత్తు తరాలు సుభిక్షంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకునే గురుతర పాత్ర పోషించేందుకు బీఆర్ఎస్ సిద్ధం కావాలని చెప్పారు. ఇంటర్ విద్యార్థిని స్థాయి నుంచి సమాజంలోని అన్ని రంగాలు, అన్నివర్గాలకు చెందిన మహిళలతో వచ్చే నెలలో తెలంగాణ భవన్‌లో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎలతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలోని విద్యార్థులు, వివిధ రంగాల మహిళలను సమీకరించి వారిలో సమరశీలత, చైతన్యాన్ని పాదుకొల్పి తద్వారా తెలంగాణలో శాశ్వత మహిళాశక్తిని రూపొందించేందుకు తెలంగాణ భవన్ వేదిక కాబోతున్నదని చెప్పారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ, శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కోసం మహిళలను సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. మహిళల మనసులో తెలంగాణ భావనను పాదుకొల్పితే ఆ భావన కుటుంబానికి, సమాజానికి వ్యాపిస్తుందని, అది తరతరాలు తెలంగాణను సుభిక్షంగా, శ్రేయస్కరంగా ఉంచుతుందని ఆకాంక్షించారు. ఎల్కతుర్తి సభలో మహిళల కోసం చేయాల్సిన

(మిగతా 2వ పేజీలో)

# పెట్టుబడులు రూ.11,062 కోట్లు



అలోక్ బాజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా చైర్మన్ శరద్ సంఘీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టోక్యో హెడ్ క్వార్టర్స్‌గా కార్యకలాపాలు సాగిస్తున్న ఎన్‌టీటీ డేటా.. 50కిపైగా దేశాల్లో 1,93,000 మంది ఉద్యోగులతో ప్రపంచంలోని టాప్%–%3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఒకటిగా ఉంది. హైదరాబాద్‌లో నిర్మించబోయే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్ 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూర్చనుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దేశంలో తెలంగాణను ఏఐ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుందని పేర్కొంది. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఎన్వరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్ (ఈఎస్‌జీ) ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నట్లు సీఎంవో వర్గాలు తెలిపాయి. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యాసంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందించనుందని.. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదపడుతుందని వివరించాయి. హైదరాబాద్ శివార్లలోని రుద్రారంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల పరిశ్రమను విస్తరించేందుకు తోషిబా అనుబంధ సంస్థ ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా (టీటీడీఐ) ముందుకొచ్చింది. రూ. 562 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు సీఎం సమక్షంలో అవగాహన ఒప్పందం చేసుకుంది. రుద్రారంలో సర్జ్ అరెస్టర్స్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించనున్నట్లు టీటీడీఐ సీఎండీ హిరోషి ఫురుటా సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. ఇప్పటికే రెండు పరిశ్రమలకు తోడుగా అదనంగా ఇది మూడో పరిశ్రమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీటీడీఐ సీఎండీ హిరోషి ఫురుటా పాల్గొన్నారు.

### తెలంగాణ పారిశ్రామిక విధానాలతోనే భారీ పెట్టుబడులు: సీఎం రేవంత్

తెలంగాణ భారీ పెట్టుబడులను సాధించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని సీఎం పేర్కొన్నారు. ఏడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని వ్యాఖ్యానించారు.

### రాష్ట్రంలో పెట్టుబడి పెట్టండి.. జపాన్ పారిశ్రామికవేత్తలతో సీఎం

తెలంగాణ కొత్త రాష్ట్రమైనా వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని.. తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మరింత ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన టోక్యోలో జరిగిన 'ఇండియా%–%జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్ షో'లో 150 మంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడారు. 'టోక్యో గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణగల వారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ప్రతిభావంతులైన నిపుణులు, స్థిరమైన విధానాలను తమ ప్రజాప్రభుత్వం అందిస్తుందని జపాన్ వ్యాపారవేత్తలకు మాటిచ్చారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, విద్యుత్ వాహనాలు, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న సానుకూలతలను వాణిజ్య, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పారిశ్రామికవేత్తలకు వివరించారు. సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది. ఆ తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైంది.

### రాష్ట్ర పారిశ్రామిక విధానాలతోనే భారీ పెట్టుబడులు

తెలంగాణ భారీ పెట్టుబడులను సాధించడంపై సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని సీఎం పేర్కొన్నారు. ఏడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని వ్యాఖ్యానించారు.

# మహిళాశక్తే తెలంగాణను నడిపిస్తది.. : కేసీఆర్

ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్యనాయకులతో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో మహిళా ప్రతినిధులతో కేసీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, హనుమకొండ జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాసర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వొడితెల సతీశ్ కుమార్, జీవన్‌రెడ్డి, చంద్రావతి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, టీఎస్పీఎస్ మాజీ సభ్యుడు సుమిత్రానంద తనోబా, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజినీ సాయిచంద్, పార్టీ సీనియర్ నేత కల్వకుంట్ల వంశీధర్‌రావు, జాగృతి నేతలు నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళాభ్యుదయానికి పార్టీ పరంగా చేపట్టబోయే కార్యాచరణపై ఎమ్మెల్సీ కవిత సారధ్యంలోని మహిళా బృందానికి పార్టీ అధినేత కేసీఆర్ పలు సూచనలు చేశారు. భవిష్యత్తు కార్యాచరణపై తీసుకోవాల్సిన చర్యలను ఉద్బోధించారు. తెలంగాణ భవిష్యత్తు రాజకీయ అవసరాలకు మహిళా శక్తిని సన్నద్ధం చేయాలని చెప్పారు. సమాజానికి మహిళే మూలకేంద్రమని కేసీఆర్ స్పష్టంచేశారు. ఇంటిని నడిపే మహిళకు సమాజాన్ని నడిపే శక్తి ఉంటుందని చెప్పారు. అటువంటి మహిళలు సమాజసేవలో, రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అంకాపూర్, ముక్రా(కే) వంటి గ్రామాలు మహిళల చేతిలో అద్భుతంగా తీర్చిదిద్దిన ఉదంతాలు కండ్లముందున్నాయని, పార్టీ నాయకత్వం అందించిన పదవులతో మహిళలు రాజకీయాల్లో రాణించి ఆదర్శంగా నిలిచిన సందర్భాలను ఉదహరించారు.

### మహిళల్లో తెలంగాణ భావన పాదుకొల్పాలి


ఎవరికి ఇష్టమున్నా, లేకున్నా భవిష్యత్తు రాజకీయాల్లో మహిళా శక్తి పెరగటం అనివార్య పరిణామమని కేసీఆర్ తేల్చిచెప్పారు. 'ఒకప్పుడు మహిళల్లో అక్షరాస్యత శాతం తక్కువ ఉండేది. కానీ, పరిస్థితులు మారిపోయినయి. మహిళలు విద్యతో పాటు అన్ని రంగాల్లో వారి శక్తిని చాటుకుంటున్నరు. వారిలో స్వావలంబన పెరిగింది. స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే వాతావరణం ఏర్పడుతున్నది. ఇలాంటి తరుణంలో మరింత చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తరు' అని తెలిపారు. 'భవిష్యత్తు రాజకీయ అవసరాలకు మహిళా శక్తిని సన్నద్ధం చేయటమే కాదు.. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ మహిళల చేతిలోనే సురక్షితంగా ఉంటుంది' అని స్పష్టం చేశారు.

### వచ్చే నెలలో విస్తృతస్థాయి సమావేశం

ఇంటర్ స్థాయి నుంచి విద్యార్థినులు, ప్రస్తుత, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళా సాహితీవేత్తలు, క్రీడాకారులు సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను భాగస్వాములను చేసేందుకు వచ్చేనెల (మే)లో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని కేసీఆర్ వెల్లడించారు. ఎమ్మెల్సీ కవిత సారధ్యంలోని మహిళా ప్రతినిధి బృందం కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఐదారు బృందాలుగా కోర్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కోర్ గ్రూప్ అన్ని జిల్లాల పర్యటన చేయాలని చెప్పారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా వివిధ రంగాలు, వర్గాల్లో ఉన్న మహిళల సమగ్ర డాటా సేకరించాలని తెలిపారు. బహిరంగ సభ తర్వాత మహిళాశక్తిని సమీకరించే కార్యాచరణపై దృష్టిసారిస్తామన్నారు. దేశంలో మరే రాజకీయ పార్టీకి లేనంత అత్యుత్తమ మహిళాశక్తి బీఆర్‌ఎస్‌కు ఉందని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా అది మరింత ద్విగుణీకృతం కావాలని చెప్పారు. పార్టీ పరంగా మహిళా విభాగం ఉన్నదని, ఆ విభాగం కింద మహిళా సైన్యాన్ని ఏర్పాటు చేయాలని, గ్రామగ్రామాన విస్తరించాలని తెలిపారు. పట్టణాలు, వార్డులు, గ్రామీణ స్థాయిలో బీఆర్‌ఎస్ మహి ళా ప్రతినిధి ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌వేదికగా ఉద్యమ సమయంలో విద్యార్థి సేనను తయారుచేశామని, తెలంగాణ సోయిని, స్పృహను నరనరాన జీర్ణించుకున్న యువకులు ఎంతోమంది నాయకులుగా ఎదిగిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళలు కేం ద్రంగా పార్టీ, ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి వంటి అనేక కార్యక్రమాలను రూపొందించి అద్భుతంగా ముందుకు పోయామని గుర్తుచేశారు.మహిళలు రాజకీయాల్లోకి వస్తే తిరుగుండదు ప్రపంచవ్యాప్తంగా పురుషాధిక్యత ఉన్నదని, మహిళలను చిన్నచూపు చూడటం కొనసాగుతున్నదని, బ్రిటన్ లాంటి దేశంలోనూ 1918 వరకు మహిళలకు ఓటు హక్కు లేదని కేసీఆర్ గుర్తుచేశారు. ప్రధానమంత్రి, రాష్ట్రపతి, స్పీకర్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ఇలా అనేక రంగాల్లో మహిళలను ఆదరించటంలో భారత దేశ సమాజమే ముందున్నదని తెలిపారు. రేపటి రోజున అది మరింత ఉధృతం కాబోతున్నదని ఉద్బోధించారు. రాజకీయంగా, సామాజికంగా మహిళల భాగస్వామ్యం పెరిగే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజం, బీఆర్‌ఎస్ పార్టీ సన్నద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని తేల్చిచెప్పారు. భవిష్యత్తులో కులాలు, మతాల ఆధారంగా రాజకీయాల్లో గెలుపోటములు ఉండవని, కేవలం పనిచేసేవాళ్లకే ప్రజలు పట్టం కడతారని, కులమతాల ప్రభావం తగ్గి అద్భుతంగా పనిచేసే మహిళలు రాజకీయాల్లో రాణిస్తారని తెలిపారు. మహిళలు రాజకీయాల్లోకి వస్తే వారికి తిరుగుండదని స్పష్టంచేశారు.

### కొత్తనాయకత్వం ఎదగాలి

సమాజంలో మహిళా నాయకత్వం ఎదగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. మహిళా రిజర్వేషన్ వల్ల అధికారంలోకి వచ్చినా వారు ఆ అధికారాన్ని సంపూర్ణంగా వినియోగించలేకపోవటం లోపం గా కనిపిస్తున్నదని, దాన్ని అధిగమించాల్సిన అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. 'ఒకచోట రిజర్వేషన్ మహిళలకు ఇస్తే.. అక్కడ మహిళలు అందుబాటులో లేకపోవటం వల్ల అక్కడున్న రాజకీయ నాయకుడి భార్యనే సహజంగా అభ్యర్థి అవుతున్నది. మహిళా రిజర్వేషన్ కల్పించటం అంటే ఇది కాదు. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు మరో కుటుంబం నుంచి మహిళ రావాలి. అంతటి మహిళా శక్తిని తయారు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది' అని కేసీఆర్ స్పష్టంచేశారు. రాజకీయాల్లో మహిళలు ముందుకెళ్లేలా అస్త్రశస్త్రాలు అందించటమే బీఆర్‌ఎస్ ధ్యేయంమని తెలిపారు. మహిళా రిజర్వేషన్ అమలైతే ఒక్క బీఆర్‌ఎస్ తరఫునే ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు 60 మం ది అవసరమవుతారని, అలా ప్రతి పార్టీ లో పోటీ చేసే మహిళలు ఎక్కడున్నారని? ప్రశ్నించారు. తాను కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు యూపీఏ పక్షాలైన మాజీ సోషలిస్ట్ పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించాయని, ఆ సమయంలో 'ఉన్న సీట్లలో 1/3 ఇవ్వాలంటే ఎవరూ ఒప్పుకోరు.. అదనంగా మూడోవంతు పెంచి ఆ సీట్లను మహిళలకు ఇస్తే ఏ సమస్యా ఉండదు' అని నాటి యూపీఏ చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సూచించిన విషయాన్ని గుర్తుచేశారు.



## రాణా ప్రతాప్, శివాజీ మన హీరోలు..

# ఔరంగజేబ్ కాదు: రాజ్‌నాథ్

ఛత్రపతి శంభాజీ నగర్: రాణా ప్రతాప్ సింగ్, ఛత్రపతి శివాజీ మహారాజ్‌లు మన జాతి హీరోలని, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ కాదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మేవాడ్ పాలకుడు మహారాణా ప్రతాప్ విగ్రహాన్ని శుక్రవారం ఛత్రపతి శంభాజీ నగర్‌లో ఆయన ఆవిష్కరించారు. జౌరంగజేబ్, బాబర్‌లను శ్లాఘించడం దేశంలోని ముస్లింలను అగౌరవపర్చడమే అవుతుందని చెప్పారు. 'ధైర్యసాహసాలు, దేశ భక్తికి ప్రతిరూపం మహారాణా ప్రతాప్..ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు ముఖ్యంగా గెరిల్లా యుద్ధతంత్రంలో ఆయనే స్ఫూర్తి'అని రాజ్‌నాథ్ తెలిపారు. ఔరంగజేబ్‌ను పొడిగేవారు అతడి గురించి పండిట్ నెహ్రూ ఏం రాశారో తెలుసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యానంతరం వామపక్ష అనుకూల భావాలు కలిగిన కొందరు చరిత్రకారులు రాణా ప్రతాప్, శివాజీలకు తగు ప్రాధాన్యం ఇవ్వలేదు సరికదా, ఔరంగజేబ్‌ను కీర్తించారని ఆయన వ్యాఖ్యానించారు. అన్ని మతాలను గౌరవిస్తూ ఉపనిషత్తులను అనువదించిన దారా షికోను ఔరంగజేబ్ చంపించాడన్నారు. మొఘలులతో జరిగిన మల్దిఘాటి యుద్ధంలో రాణా ప్రతాప్ సైన్యాధికారి హకీంఖాన్ సూరి ప్రాణత్యాగం చేశాడని చరిత్రను మంత్రి గుర్తు చేశారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు

సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. 'రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్" అనేది ఈ – వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# నక్సలిజం నిర్మూలనలో వెన్నెముక సీఆర్‌పీఎఫ్

వివరించారు. కశ్మీర్‌లో ఉగ్రవాదంపై, ఈశాన్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, మావోయిస్టులను నాలుగు జిల్లాలకు పరిమితం చేయడం ద్వారా జాతి భద్రతలో సీఆర్‌పీఎఫ్ సేవలు నిరుపమానంగా మారాయని అమిత్ చెప్పారు. ధైర్యసాహసాలకు మారుపేరైన కోబ్రా కమాండోల పేరు వింటేనే నేడు కాకలు తీరిన నక్సలైట్లు సైతం వణికిపోతున్నారని ఆయన తెలిపారు. బ్రిటిష్ పాలనలో 1939లో 'క్రౌన్ రిప్రజెంటేటివ్ పోలీస్'గా ఏర్పడిన ఈ బలగాల పేరును 1949లో హోం మంత్రి సర్దార్ పటేల్ హయాంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌గా మార్చారు.

### 2047 కల్లా మనమే నంబర్ వన్

దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకునే 2047 నాటికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అన్ని రంగాల్లో ప్రపంచంలోనే అగ్ర స్థానంలో నిలుస్తామని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పటికే ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిలిచిందన్నారు. మరికొద్ది సంవత్సరాల్లోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాజస్తాన్‌లోని సిరోహిలో బ్రహ్మ కుమారీస్ సంస్థలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. 'సాయుధ బలగాల త్యాగాలు, అంకితభావం, బలిదానాల ఫలితంగాదేశ ప్రజలు సురక్షితంగా ఉన్నారు. అత్యంత కఠినమైన పరిస్థితులను తట్టుకుంటూ వారు తమ జీవితాల్లోని అమూల్యమైన కాలాన్ని దేశ సరిహద్దులను కాపాడటానికి అంకితం చేస్తున్నారు' అని కొనియాడారు.

# నేటి నుంచి ఈఏపీ సెట్ హాల్‌టికెట్లు

జరుగనున్నాయి. ఈ పరీక్షల ఏర్పాట్లను జేఎన్‌టీయూహెచ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో దీన్‌కుమార్ వివరించారు.

### ఒక్క నిమిషం నిబంధన అమలు

హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, దీని ద్వారా పరీక్ష కేంద్రాన్ని తేలికగా తెలుసుకోవచ్చని దీన్‌కుమార్, విజయకుమార్‌రెడ్డి తెలిపారు. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు. మొత్తం 16 జోన్లలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) జరుగుతుందని, ఇందులో నాలుగు జోన్లు హైదరాబాద్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. అగ్రి, ఫార్మాకు 112, ఇంజనీరింగ్‌కు 124 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన ట్లు వివరించారు. పరీక్ష కేంద్రం లోపలికి 90 నిమి షాల ముందే అనుమతిస్తామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి 2,19,420.. అగ్రి, ఫార్మాకు 86,101, రెండు విభాగాలకు కలిపి 253 దరఖాస్తులు వచ్చాయని విజయకుమార్ రెడ్డి వెల్లడించారు. మీడియా సమావేశంలో జెఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి కిషన్‌కుమార్‌రెడ్డి, ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వీటిని మరిచిపోవద్దు

పరీక్ష కేంద్రం లొకేషన్‌ను హాల్ టికెట్‌పై ముద్రించిన క్యూఆర్ కోడ్ ద్వారా ముందే గుర్తించవచ్చు. ఉదయం సెషన్‌కు 7.30 గంటలకు, సాయంత్రం సెషన్‌కు మధ్యాహ్నం 1.30 గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. బయోమెట్రిక్ హాజరు తీసుకుంటారు కాబట్టి విద్యార్థులు చేతులకు మెహందీ, టాటూలు, ఇంకు వేసుకోకూడదు. పరీక్ష కేంద్రంలోకి బాల్ పాయింట్ పెన్, పెన్సిల్, హాల్ టిక్కెట్, ఐడీ ప్రూఫ్ మాత్రమే అనుమతిస్తారు. క్యాలిక్యులేటర్, సెల్‌ఫోన్, రిస్ట్‌వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరు. ద్విభాషలో ఉండే ప్రశ్నలు ట్రాన్స్‌లేషన్‌లో తేడా వస్తే, ఇంగ్లిష్‌లోని ప్రశ్ననే ప్రామాణికంగా తీసుకుంటారు. పరీక్ష తర్వాత విడుదల చేసే ప్రాథమిక కీపై అభ్యంతరాలు లేవనెత్తాలంటే ప్రతి ప్రశ్నకు రూ.500 చెల్లించాలి. ఆ ప్రశ్నలో తప్పులుంటే ఈ మొత్తాన్ని ఏడు రోజుల్లో తిరిగి ఇచ్చేస్తారు. లేని పక్షంలో ఆ డబ్బు తిరిగి రాదు. నిరాధార అభ్యంతరాలను అదుపు చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు.

# జేఈఈ మెయిన్‌లో తెలుగు తేజాలు

## 100 పర్సంటైల్ సాధించిన టాప్ 24లో నలుగురు మనోళ్లే



హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (జేఈఈ మెయిన్)లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. దేశవ్యాప్తంగా 24 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా వారిలో నలుగురు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. తెలంగాణకు చెందిన హర్ష్ ఎ. గుప్తా, వంగల అజయ్‌రెడ్డి, బనిబ్రత మజీతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాయి మనోజ్ఞ గుత్తికొండ 100 పర్సంటైల్ సాధించారు. అలాగే టాప్%–%100 ర్యాంకుల్లో 15 మంది తెలుగు విద్యార్థులు ఉన్నారు. 99 పర్సంటైల్‌లో వంద మందికిపైగా చోటు సాధించారు. జేఈఈ మెయిన్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శుక్రవారం అర్ధరాత్రి విడుదల చేసింది. రాజస్తాన్‌కు చెందిన ఎండీ అనాస్, ఆయుష్ సింగల్ తొలి రెండు ర్యాంకులు సాధించారు. జేఈఈ మొదటి విడత పరీక్ష జనవరిలో జరిగింది. రెండో సెషన్‌ను ఏప్రిల్ 2, 3, 4, 7, 8 తేదీల్లో నిర్వహించారు. దేశవ్యాప్తంగా 10,61,849 మంది ఈ పరీక్షకు రిజిస్టర్ చేసుకున్నారు. వారిలో 9,92,350 మంది పరీక్ష రాశారు. తెలుగు రాష్ట్రాల నుంచి 2 లక్షల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. జేఈఈ మొదటి, రెండో విడత పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకొని ర్యాంకులు ప్రకటించారు. వాటి ల్లో 2.50 లక్షల మందిని అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక చేశారు. ఈ పరీక్షకు ఈ నెల 23 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. మే 2న పరీక్ష ఉంటుంది.



## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్

నాచారం, ఏప్రిల్ 18 ( వార్త మిర్రర్ ) :

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ రోడ్ నెంబరు 3 లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజి పనులను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులు డ్రైనేజి పైపు లైను మరో 40 మీటర్ల మేర పొడిగింపు అవసరమని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే 40 మీటర్ల డ్రైనేజి లైను పొడిగింపు కొరకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు కోతి యాదగిరి గౌడ్, నర్సింగరావు, నాగేశ్వర్ రావు, చిన్న, శీలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం...సామ మహేందర్ రెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 18 ...తెలంగాణ రాష్ట్రాన్ని రావణ కాష్టగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. అడుగడుగునా ప్రభుత్వ వైఫల్యాలు, చెల రేగుతున్న కాంగ్రెస్ నాయకుల గూండా గిరి. కందుకూర్ లో జరిగిన ఉదంతం ఉదాహరణ.. కందుకూరు ఘటనపై భగ్గుమన్న మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సబితమ్మ జోలికి వస్తే ఊరుకునేదిలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇచ్చిన హామీలు నెరవేర్చ చేతకాక, అలివి గాని హామీలు ఇచ్చి అబద్ధపు మాటలతో గద్దెనెక్కి ప్రజల నెత్తురు పిలుస్తున్న ఈ ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోక తప్పదన ఇంటా బయట రాష్ట్ర పరువును తీస్తూ, ఉన్నత న్యాయస్థానాలు మొట్టికాయలు వేసినా కూడా మారని సోయలేని ప్రభుత్వం,. త్వరలో మీకు ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉదంతం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన పిదప, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మీద కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అధికారుల్ని టార్గెట్గా పెట్టుకొని పాలన సాగిస్తూ మహిళా శాసనసభ్యుల అధికారిక కార్యక్రమాల్లో కాంగ్రెస్ గుండాలను పంపించి అప్రజా స్వామ్య పద్ధతిలో వారు ప్రవర్తిస్తున్న తీరు సమాజానికి గొడ్డలి పెట్టు..మన ప్రియతమ మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం గా భావిస్తూ నిత్యం 18 గంటలు ప్రజలతో మమేకమై వారి ఆలనా పాలనా బాధలు చూస్తూ నియోజకవర్గానికి ఒక తల్లిలాగా నిరంతరం ప్రజాసేవకు కట్టుబడి ఉంటుంటే కళ్ళు ఓర్వని కాంగ్రెస్ కబోదులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు..గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిన సబితా ఇంద్రారెడ్డి ని మరువకూడదు, కరోనా లాంటి మహమ్మారి సమయంలో ఇప్పుడు మాట్లాడుతున్న నాయకులు ఎక్కడ ఉన్నారు,. అలాంటి సమయంలో కూడా సబితా ఇంద్రారెడ్డి ఇంటి కాడ ఉండకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ అనేక కోవిడ్ సెట్లు ఏర్పాటు చేసి ఎందరివో ప్రాణాలు కాపాడిన ధీర వనిత ఆమె, అలాగే హైదరాబాద్ వరదలు వచ్చినప్పుడు ఉస్మాన్ సాగర్ లాంటి చెరువు వలన పెద్ద పెనుముప్పు కలిగినప్పుడు కూడా నిద్రలేని రాత్రులు గడుపుతూ ఆ ఏరియాలో రాత్రనకా, పగలనకా తిరుగుతూ, ఎప్పటికప్పుడు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను అప్రమత్తం చేసి ప్రజలను సురక్షిత స్థానాలకు చేర్చిన ఘనత సబితా ఇంద్రారెడ్డి కే సొంతం అలాంటి మహోన్నత నాయకురాలు కందుకూరు మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసినప్పుడు, కాంగ్రెస్ గుండాలు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికి పరాకాష్ట.భవిష్యత్తులో కందుకూర్ లాంటి ఘటన పునరావృతం అయితే సబితమ్మ సైనికులు ఊరుకోరు ధీటుగా స్పందిస్తారు,.. ప్రజాస్వామ్య పద్ధతిలో మేము కదులుతున్నాం మా సహనాన్ని పరీక్షించవద్దు ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా మీ అరాచకాలకు చమర గీతం పాడే రోజు దగ్గరలోనే ఉందిఅని అన్నారు


## పిల్లల సెల్ ఫోన్ వాడకం పై తల్లిదండ్రులు ఓ కంట కనిపెట్టాలి

### అక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ లకు బానిసలు కావద్దు.-రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత గేమింగ్, ఫ్లాట్ ఫార్మ్ ఐపిఎల్ బెట్టింగ్ ల పై స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, పూర్ణ నంది తెలుగు తేజం అవార్డు గ్రహీత రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత తక్కువ సమయంలో పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆకాంక్షతో యువత అక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి. ఆర్థికంగా నష్టపోవడంతో పాటు చివరకు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేకంగా నిఘా వేయాలని వారి పట్ల శ్రద్ధ వహించాలని. వారు సెల్ ఫోన్ లో చేసే కార్యకలాపాలను ఒక కంట కనిపెట్టాలని సూచించారు. బెట్టింగ్ యాప్స్ లను ఉపయోగించడం ద్వారా వ్యక్తిగత సమాచారం బ్యాంకు అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లే ప్రమాదం ఉందని తెలిపారు వారి ఉచ్చులో పడద్దని తెలిపారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ పూర్ణ నంది తెలుగు తేజం అవార్డు గ్రహీత, రాపర్తి సురేష్ గౌడ్



## వధూవరులను ఆశీర్వదించిన వివిధ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 18( వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన వంగరి వెంకయ్య- కళమ్మ దంపతుల కుమార్తె మానస్విని ( ప్రశాంతి)- అనిల్ కుమార్ దంపతుల వివాహము జైహింద్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గునిగంటి రాజు, బిజెపి నాయకులు వంగరి రఘు, వీరమల్ల జంగయ్య, బద్దం యాదయ్య, టిఆర్ఎస్ నాయకులు పాశం కృష్ణ, పేరా రమేష్, వంగరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### దిశా నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 18

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రాయికల్ పట్టణ, మండల ముఖ్య నాయకులతో సమావేశమై బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ పుట్టి 24 ఏళ్లు పూర్తిచేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు ఏప్రిల్ 27న నిర్వహించే పార్టీ రజతో సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరు సిద్ధంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని త్వరలోనే వారికి ప్రజలు గుణపాఠం చెప్తారు అని అన్నారు. ఏప్రిల్ 27న గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగురవేసి సన్నాహక సమావేశానికి బయలుదేరాలని అన్నారు. పెద్ద ఎత్తున జనాలు తరలివచ్చి మన జగిత్యాల నియోజకవర్గ సత్తా చాటాలని అన్నారు. అనంతరం పలు వార్డుల్లో ర్యాలీగా బయలుదేరి చలో వరంగల్ వాల్ పోస్టర్ ను స్వయంగా అంటించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్, మండల అధ్యక్షుడు మల్లేష్, కోఆర్డినేటర్ శ్రీధర్, మాజీ ఏఎంసీ చైర్మన్లు రాణి, సాయి, ఉదయ శ్రీ, మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, నాయకులు మాజీ



కౌన్సిలర్ లు సత్య నారాయణ, రాజేష్ గౌడ్, సాయి కుమార్, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, నాయకులు మహేశ్వరరావు, దొంతి నాగరాజు, సురేందర్, గంగారం, మహేష్, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వెల్ఫేర్ లో గెలుపొందిన నవీద్

### వరుసగా మూడవ సారి జన విజయం సాధించిన నవీద్.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ, హైదరాబాద్ 16 ఏప్రిల్ 2025 న దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల లో బాగంగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (నాన్ టీచింగ్ స్టాఫ్) యొక్క ఎన్నికలలో షేక్ నవీద్ ప్రెసిడెంట్ గా వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా గెలుపొందారు. ఈ ఎన్నికలను ఏప్రిల్ 16 నిర్వహించగా 17 తేదీన పలితాలను వెల్లడించారు. మొహమ్మద్ షానవాజ్ అలీ ఖురేషి జనరల్ సెక్రటరీ వరుసగా మూడోసారి, సయ్యద్ గౌస్ సెక్రటరీ 5 వ సారి, సయ్యద్ యూసుఫ్ రజ్వీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరంతరంగా 7వ సారి గెలిచారు. ఈ నేపథ్యం లో నవీద్ మాట్లాడుతూ... బోధనేతర సిబ్బంది అందరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరచాడు. అంతర్గత సిబ్బందికి వెయిటేజీ, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, వైద్య సౌకర్యాలు , పదోన్నతి విధానాలు వంటి అన్ని అంశాలపై కష్టపడి పనిచేస్తాము అని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ఈ ఎన్నికలు 2 సంవత్సరాలకు ఒకసారి జరుగనున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారిలో షేక్ నవీద్ – ప్రెసిడెంట్, ధరమ్‌జీత్ కుమార్ – వైస్ ప్రెసిడెంట్, మొహమ్మద్ షావ్నావాజ్ అలీ ఖురేషి – జనరల్ సెక్రటరీ, ఎంఏ నవాజ్ – జాయింట్ సెక్రటరీ, సయ్యద్ గౌస్ – సెక్రటరీ, సయ్యద్ యూసుఫ్ రజ్వీ – ఆర్గనైజింగ్ సెక్రటరీ, రజాక్ షరీఫ్ – కోశాధికారి, మొహమ్మద్ జావేద్, ఎండీ ఆసిఫ్ , ఎం ఖయ్యూమ్ బాబా ఎగ్జిక్యూటివ్ సభ్యులు. ఎన్నికల్లో గెలిచిన తర్వాతనవేద్ మాట్లాడుతూ బోధనేతర సిబ్బంది అందరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరచాడు, అంతర్గత సిబ్బందికి వెయిటేజీ, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, వైద్య సౌకర్యాలు , పదోన్నతి విధానాలు వంటి అన్ని అంశాలపై కష్టపడి పనిచేస్తాము అని హామీ ఇచ్చారు.





## దర్పల్లి రామయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి చిలువేరు జంగయ్య ఏప్రిల్ 18):వన ప్రేమికుడు మన కుమ్మర ఆణిముత్యం, స్వర్గీయ వనజీవి దర్పల్లి రామయ్య కుటుంబాన్ని పరమార్శించిన తెలంగాణ కుమ్మర శాలివాహన ఎంప్లైస్ వెల్ఫేర్ అసోసియేషన్ టీకే. సేవాసభ్యులు,ఈ సందర్భంగా రామయ్య కుటుంబానికి 25000 ఇరవై ఐదువేల రపాయలు ఆర్థికసహాయాన్ని అందచేసారు, కుటుంబానికి ప్రభుత్వం తరపునుండి ఆర్ధికసహాయం అందేలా చేస్తామని, ఆ కుటుంబానికి టికే. సేవ అండగా ఉంటుందని తెలియచేసారు,ఇట్టి కార్యక్రమంలో, టికే. సేవ రాష్ట్ర అధ్యక్షులు డావోరుగల్లు రవిశంకర్ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యాడ దశరధ రావు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుమ్మరి లక్ష్మీ నారాయణ.రాష్ట్ర కోశాధికారి నిమ్మలూరి శ్రీనివాస్. రాష్ట్ర ఉపాధ్యక్షులు. సంగెం సూర్యరావు. కే శ్యామ్ కుమార్ మరియు ఖమ్మం జిల్జిల్లా అధ్యక్షులు సిలివేరు జనార్దన్ మర్రి పేడ మండల అధ్యక్షులు అలువాల ఉపేందర్ కార్యవర్గ సభ్యులు,స్థానిక కుమ్మర బంధువులు పాల్గొనారు.




## విద్యార్థినీ విద్యార్థుల లక్ష్యానికి నాంది ఆకాష్ ఫౌండేషన్స్

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 18:విద్యార్థినీ విద్యార్థులు తమ తమ లక్ష్యాలను చేర్చేందుకు ఆకాష్ ఫౌండేషన్స్ ఎంతగానో దోహదపడుతుందని తెలంగాణ రీజినల్ హెడ్ ఊ రిటి అమిత్ కుమార్ అన్నారు.శుక్రవారం ఏఎస్ రావు నగర్ లో తమ 15వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి నుంచి విద్యార్థినీ విద్యార్థులు ఆశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ఆసక్తి ఉన్న కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తమ ఫౌండేషన్ ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఆకాష్ ఫౌండేషన్స్ 340 బ్రాంచ్ లను నెలకొల్పి ఉన్నత శిక్షణను ఇస్తున్నామని వివరించారు.విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే జేఈఈ,నీట్,మెడిసిన్ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా ఎనిమిది తొమ్మిది పది తరగతులలో నీట్,జెఈఈ ఫౌండేషన్ కోర్సు లకు ఏఎస్ రావునగర్ బ్రాంచ్ లో శిక్షణ ఇస్తామన్నారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు నీట్,జెఈఈ కోర్సులలో రెండు సంవత్సరాల దీర్ఘకాలిక కోర్సును అందజేస్తున్నామని తెలిపారు.ఏఎస్ రావు నగర్ బ్రాంచ్ ను ఏఎస్ రావు నగర్,ఈసీఐఎల్, దమ్మాయిగూడ,కుషాయిగూడ,నాగారం,ఘట్కేసర్,కీసర తదితర ప్రాంత విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆకాష్ ఇనిస్టిట్యూట్స్ రీజినల్ సేల్స్ అండ్ గ్రోత్ హెడ్ భరత్ మండడి,దక్షిణ ప్రాంతీయ కార్యకలాపాలు నిశాంత్ శ్రీవాస్తవ,సెంటర్ హెడ్ దీపక్ కుమార్ తులా,ఎడి అకాడమిక్స్ కె.వి రామంజనేయులు,ఏరియా సేల్స్ హెడ్ కె.వి.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




## వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

### - మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులను సూచించిన కమిషనర్ సుధీర్ బాబు

ఎల్బీనగర్, 18 ఏప్రిల్: వనస్థలిపురం పోలీస్ స్టేషన్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు (ఐపిఎస్) శుక్రవారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఎస్సైలను ఆదేశించారు.



## యువత సేవాభావం అలవర్చుకోవాలి

### -ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 18

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సందర్శించారు.. ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో... జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హెూమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ, యువకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ యువత సేవా భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పతంలో దూసుకెళ్లి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారని అన్నారు. శిక్షణ కేంద్రంలో నీటి సమస్యను గురించి సిబ్బంది తెలపగా వెంటనే బోరు వెల్ ను మంజూరు చేశారు. ప్రధాన ద్వారం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు, ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి, నాయకులు కోల శ్రీనివాస్, డాక్టర్ మహేందర్ బాబు, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజారెడ్డి, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి, వనిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నిశిల్పారామం లో శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా న్యూ జెర్సీ నుండి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి శ్రీమతి నీలిమ రాజు తన ప్రదర్శనలో కృష్ణ పంచకం, నారాయణీయం, వీక్షేదా దేవ దేవం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. సంచలన స్కూల్ అఫ్ డాన్స్ నాట్య గురువులు శ్రీమతి పద్మ కళ్యాణ్ గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహనం, గంధము పూయరుగా, జనుత శబదం, చిన్న వినాయక కౌతం, జయ జయ దుర్గే, నీల మేఘ శరీర, దశావతారం అంశాలను కృతిక, కుందన, శాన్విక , శ్రీలత, సహస్ర, వన్య, నేత్ర, ఉష శ్రీ, సాహితి , ఆశ్రిత, చక్రికా, రిధి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ వద్ద కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 18

జగిత్యాల జిల్లా రాయికల్ పరిధి లోని రామాజిపేట్, మూటపెల్లి, కొత్తపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి, డైరెక్టర్లు బోద భూమారాజం, గుండ నరేష్, రామాజిపేట్ మాజీ సర్పంచ్ బెజ్జంకి రమాదేవి- మోహన్, మాజీ ఉప సర్పంచ్ జకీలేటి హరీష్ రావు, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మూటపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం, మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కాటుపెల్లి రాజశేఖర్, వడ్డెర కాలనీ మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల నర్సయ్య, మరియు ఇంచార్జ్ సీఈఓ కటుకం జగదీశ్, సెంటర్ ఇంచార్జి గుగ్గిల్ల సురేష్, పల్లికొండ మహేష్ మరియు సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




# వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ, రద్దు చేయాలని కోరుతూ మసీదుల ముందు ముస్లింల నిరసన

మిర్యాలగూడ , ఏప్రిల్ 18:- (వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణంలోని కొన్ని మస్జిద్ లలో వక్ఫ సవరణ చట్టం పట్ల ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు, రద్దు చేయాలని ప్ల కార్డులు ప్రదర్శించారు. శుక్రవారం సీతారామపురం అరాఫత్ మస్జిద్, ఇస్లాంపుర హనిఫాగని మస్జిద్, బంగారుగడ్డలోని అక్బర్ సిద్దిక్ మస్జిద్, తాళ్లగడ్డలోని మొహమ్మదియా మస్జిద్, గౌస్ నగర్ లోని ఆబిదా కరీం మస్జిద్ లలో నమాజ్ అనంతరం ఆయా మసీదుల ముందు కమిటీ ప్రతినిధులు, ఇమామ్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ సవరణ చట్టంను వెంటనే రద్దు చేయాలని కోరారు. వక్ఫ సవరణ చట్టం వక్ఫ ఆస్తులను కార్పొరేట్ బడా పెట్టుబడి దారులకు అప్పగించడానికేనని వారన్నారు. వెంటనే ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేసి వక్ఫ ఆస్తులను ముస్లింల సంక్షేమానికి వినియోగించాలని వారన్నారు.



# సూర్య ధన్వాంతరి దేవాలయం లో ఘనంగా కుంకుమ పూజ

వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) ఏప్రిల్ 18

జగిత్యాల్ పట్టణం లోని సూర్య ధన్వాంతరి దేవాలయం లోని ధనలక్ష్మి వద్ద శుక్రవారం రోజున ఆలయ అర్చక స్వామి చిలుకముక్కు నాగరాజు ఆధ్వర్యంలో మాతలచే కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. లక్కీ డిప్ ద్వారా ఒకరిని సెలక్ట్ చేసి వారికి శేష వస్త్రం చే సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు నాగరాజు మాట్లాడుతూ ఇదే మాదిరిగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగు చుండును. దీనికి ఎలాంటి రుసుము లేదు. కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరు. మరియు రవాణా సౌకర్యం కలదు. కావున అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్. డాక్టర్. వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త శ్రీ భారతాల రాజసాగర్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, భారతాల గీత, సాయి రాణి, విజయ, మానస, లక్ష్మి, రమాదేవి, లత, స్వప్న, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు.

# తార్నాక టీజీఎస్ఆర్టీసీ ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్ సేవలు

## ఉద్యోగులకు అందుబాటులోకి 12 బెడ్ల ఎమర్జెన్సీ కేర్ యూనిట్

## ప్రారంభించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 18.... తార్నాకలోని టీజీఎస్ఆర్టీసీ ఆసుపత్రిలో గుండె జబ్బులకు సంబంధించిన క్యాథ్ ల్యాబ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. క్యాథ్ ల్యాబ్ తో పాటు 12 బెడ్లకు విస్తరించిన ఎమర్జెన్సీ కేర్ యూనిట్‌ను శుక్రవారం టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ప్రారంభించారు. ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ సహకారంతో తార్నాక ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్ ను సంస్థ ఏర్పాటు చేయగా.. క్రిటికల్ కార్డియక్ కేర్ యూనిట్ కు అశోక్ లేలాండ్ సంస్థ సహకరించింది. అలాగే, ఎమర్జెన్సీ కేర్ యూనిట్ విస్తరణకు నిర్మాణ్ డాట్ ఓఆర్జీ అనే సంస్థ ద్వారా ఐఓసీఎల్ ఆర్థిక సాయం చేసింది. ప్రారంభోత్సవంలో వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. టీజీఎస్ఆర్టీసీకి ప్రధాన వనరులైన ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందని యాజమాన్యం భావించి.. తార్నాక ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా తీరిదిద్దామని చెప్పారు. దేశంలో ఏ ఆర్టీసీలో లేనివిధంగా ఉద్యోగులకు ఇక్కడ కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా మెరుగైన వైద్య సేవలను ఉద్యోగులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే తార్నాక ఆస్పత్రిలో 2021లో ప్రతి రోజు సగటున 600 అవుట్ పేషంట్లు రాగా.. ప్రస్తుతం దాదాపు అది 2 వేలకు పెరిగిందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని క్యాథ్ ల్యాబ్, క్రిటికల్ కార్డియక్ కేర్ యూనిట్ తో పాటు ఎమర్జెన్సీ కేర్ యూనిట్ విస్తరణకు సహకరించిన ఐఓసీఎల్, ఫ్యాక్ట్స్ ఫౌండేషన్, అశోక్ లేలాండ్ సంస్థల ప్రతినిధులను ఈ సందర్భంగా సజ్జనర్ అభినందించారు. ఈ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన పూర్తిస్థాయి ఎమ్మారై సిటీ స్కాన్ సౌకర్యంతో పాటు ఎమర్జెన్సీ వార్డు, 24 గంటల ఫార్మసీ, ఫిజియోథెరఫి యూనిట్ అందుబాటులో ఉన్నాయన్నారు. తాజాగా క్యాథ్ ల్యాబ్ సేవలను ప్రారంభించడంతో ఇక్కడ అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఉద్యోగులతో పాటు వారి జీవిత భాగస్వాములకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి.. అందరి హెల్త్ ప్రొఫైల్స్‌ను రూపొందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలున్న 900 మందికి తార్నాక ఆసుపత్రిలో అత్యవసర చికిత్సను అందించి వారిని ప్రాణాపాయం నుంచి కాపాడినట్లు తెలిపారు. సాంకేతికతను వినియోగించుకుని ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్ లోనూ సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు ఎన్నో కార్యక్రమాలను యాజమాన్యం తీసుకువస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకన్న, తార్నాక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజా మూర్తి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్ తో పాటు ఐఓసీఎల్ నుంచి సురజ్ కుమార్, భాస్కర్ రావు, కైలాస్ కాంత్, నిర్మాన్ ఆర్గనైజేషన్ నుంచి శాంతి కుమార్, అనురాధ, ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ ఎండీ శ్రీనివాస్ కుమార్, అశోక్ లేలాండ్ ప్రతినిధులు నీరేష్ తివారి, సూర్యనారాయణ, రమేశ్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన..చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 18

ప్రాథమిక సహకార సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తాళ్ల సింగారం,గుండ్ల బావి,అంకిరెడ్డిగూడెం,పంతంగి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు.డిసిసిబి చైర్మన్ మాట్లాడుచూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు.సన్నారకం ధాన్యానికి మద్దతు ధర రూపాయలు 2320 ,బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలియజేశారు.సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్ ని శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు.చౌటుప్పల్ మండలంలో నూతనంగా స్వాములవారి లింగోటం గ్రామంలో ఒక సొసైటీ ఏర్పాటు చేయనున్నట్లు డీసీసీబీ చైర్మన్ కుంభ శ్రీనివాసరెడ్డి తెలిపారు,దీనికి గాను సంఘ అధ్యక్షులు పాలకవర్గం డీసీసీబీ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరిక్రిష్ణ, కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ కె సురేష్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,డైరెక్టర్లు భాతరాజు సాయిలు,సప్పిడి వెంకట్ రెడ్డి,చీర్క సంజీవరెడ్డి,మాజీ సర్పంచులు బాతరాజు సత్యం,ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్,సుర్వి మల్లేష్ గౌడ్,పబ్బు రాజు గౌడ్,బోయ దేవేందర్,గిరకంటి నిరంజన్ గౌడ్,దూడల బిక్షం గౌడ్,షాది ఖానా చైర్మన్ కరీం ,డైరెక్టర్స్ బోయ వెంకట్,ఢిల్లీ చంద్రకళ,పబ్బు శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్ హన్నుబాయి ,మరియు ఢిల్లీ మాధవరెడ్డి,అర్ధ వెంకట్ రెడ్డి,కొత్త పర్వతాలు,చిర్క అంజిరెడ్డి, సుర్కంటి రామిరెడ్డి,జాల మల్లేష్,సుర్వి సత్తయ్య,సుర్కంటి వెంకటరెడ్డి,గుత్త శ్రీధర్ రెడ్డి ఏ ఈ ఓ లు వెన్నెల,ఉమామహేశ్వరి,కార్యదర్శి వై,రమేష్ పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ చట్టంపై యధాస్థితి కొనసాగిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాల పట్ల ఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి ఫారూఖ్ హర్షం

మిర్యాలగూడ ,ఏప్రిల్ 18:-( వార్త మిర్రర్)వక్ఫ చట్ట సవరణకు వ్యతిరేకంగా స్టే విధించిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకు ధన్యవాదాలు తెలుపుతూ, నల్ల చట్టానికి స్టే విధించడం పట్ల ఆలిండియా మజ్లిస్ ఇత్తెహదుల్ ముస్లిమీన్ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్ హర్షం ప్రకటించారు. శుక్రవారం ఆల్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 5న భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుకుంటూ ఈ చట్టాన్ని, ఆర్టికల్ 26 ఆర్టికల్ 28 ఆర్టికల్ 30 ఆర్టికల్ 18 ప్రకారం రద్దు చేయాలని కోరారు. అలాగే భారతదేశ సార్వభౌమత్వాన్ని, లౌకికత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుకుంటూ ఇలాంటి నల్ల చట్టాలను రాబోయే రోజుల్లో వ్యతిరేకించాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశంలో కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, హాజీ బాబా, కరీం, నవాజ్ పాల్గొన్నారు.






# ఘనంగా పలు చర్చిల్లో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలు

మిర్యాలగూడ ఏప్రిల్ 18:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం, పట్టణంలోని పలు గ్రామాల్లో, వాడల్లో గుడ్ ఫ్రైడే శుక్రవారం నాడు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ఉపవాసాలు ఉండి అర్ధరాత్రి నుండి సాయంత్రం వరకు వివిధ చర్చిల్లో ప్రార్థనలు చేశారు. ప్రధానంగా వినోబానగర్ లోని రోమన్ కాథలిక్ చర్చి, రంగ్రేజ్ బజార్, బంగారుగడ్డలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిల్లో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. దుబ్బతండాలోనిహౌస్ ఆఫ్ ప్రేయర్స్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో పాస్టర్ హన్యానాయక్ శిలువా మోశారు. కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్, పాస్టర్లు, తెలుగు బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు కెఎస్ విక్టర్, వివిధ చర్చిల బాధ్యులు ఎలీషా, మేరీ విజయ, చిలుక విద్యాసాగర్, కోడిరెక్క మట్టయ్య తదితరులు పాల్గొన్నారు,



# వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను కలిసిన దళిత జన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ యాదగిరి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 18... హైదరాబాద్ లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి అంబేద్కర్ జగ్జీవన్ రామ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం, రవీంద్రభారతిలో ప్రతిష్టాత్మకంగా జయంతి ఉత్సవాల నిర్వహణతో పాటు అవార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత జన సమితి అధినేత బొజ్జ యాదగిరికి చేసిన ఉద్యమాలను, ప్రజా సమస్యలపై పోరాటాలను, వారు చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం "దళిత రత్న" అవార్డును అందజేయడం జరిగింది. ఈశుభ సందర్భంగా మంత్రిని కలిసి వారి చేతుల మీదుగా శాలువాతో సన్మానం "దళిత రత్న" అవార్డును అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్, డీజే ఎస్ సీనియర్ నాయకులు గంధమల్ల క్రిష్టయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## తార్నాక జంక్షన్ రాకపోకలను ప్రారంభించిన ట్రాఫిక్ పోలీసులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 18 ....ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా దాదాపు 8 ఏళ్ల క్రితం మూసి వేసిన తార్నాక జంక్షన్ను పునరుద్ధరణ చేసే క్రమంలో 15 రోజుల పాటు ట్రయల్ రన్ కోసం శుక్రవారం తార్నాక జంక్షన్ ను ఓపెన్ చేశారు. దీంతో ఇంత కాలం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లాలాపేట వైపు వేళ్ల వాహనదారులు రైల్వే డిగ్రీ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన యూ టర్న్ నుంచి రాకపోకలు సాగించేవారు. తార్నాక జంక్షన్ పునరుద్ధరణతో వీరు ఇక నుంచి తార్నాక సిగ్నల్ మీదుగా నేరుగా వెళ్లుతున్నారు. కాగా సిగ్నల్ టైమింగ్స్ వలన తార్నాక చౌరస్తాకు ఇరు వైపుల వాహనాలు అధిక సంఖ్యలో నిలిచిపోయి రోడ్లపై ట్రాఫిక్ జాం ఏర్పడింది. దీనిపై పలువురు వాహనదారులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణతో పాటు పుట్పాత్ల నిడివి తగ్గించాలనీ అధికారులకు సూచిస్తున్నారు. దినమంతా వాహనాల రాకపోకలు ట్రాఫిక్ను నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షించారు. ?



# నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలను ఏర్పాటు చేస్తున్న షాపు నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి ఎంసిపిఐయు

మిర్యాలగూడ ఏప్రిల్ 18:- (వార్త మిర్రర్ )మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలో ఎస్బిఐ కాంప్లెక్స్ వెనకాల సెట్ బ్యాక్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ ఏరియాలో నిర్మించిన దుకాణ సముదాయం కట్టడాలను తొలగించాలని ఎంసిపిఐయు రాష్ట్రకార్య వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య కోరారు. సుందర్ నగర్ లో మురుగు కాల్వపై ఇల్లు నిర్మించాడన్న ఆరోపణలపై పేద గుడిసె కూల్చిన అధికారులు రెసిడెన్షియల్ ఏరియాలో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన సముదాయం ఎందుకు కూల్చరని ఆయన ప్రశ్నించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అయిన జిల్లా అదనపు కలెక్టర్, అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మట్టయ్య కోరారు. ఆయన వెంట నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ ఉన్నారు.



## ప్రకృతి వైపరీత్యాల కారణంగా

## నష్టపోయిన బండి మల్లయ్య కు ప్రభుత్వం ఆదుకోవాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి జిల్లాలో పలుచోట్ల ఈదురు గాలులు. ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది రాజపేట మండలం రేణిగుంట గ్రామ శివారులో పిడుగుపాటుతో బండి మల్లయ్య గొర్రెల కాపరికి చెందిన 50 గొర్రెలు, మేకలు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. జీవధారమైన గొర్రెలు, మేకల మృతి చెందడంతో దిగ్భ్రాంతికి గురైన బండి మల్లయ్య ప్రకృతి వైపరీత్యా కారణంగా నష్టపోయిన బండి మల్లయ్యకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## బాలుడు మిస్సింగ్ పోలీసుల గాలింపు

వార్త మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 18 :



బాలుడు మిస్సింగ్ అయిన సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన పుట్ట పోశయ్య కవిత ఇద్దరు కుమారులు. మొదటి కుమారుడు రాజేష్(13) మండలంలోని మోగిలిపేట్ గ్రామంలో వల్ల చిన్న నాన్న దగ్గర ఉండి ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి విద్య అభ్యసిస్తున్నాడు. గత 8రోజుల క్రితం సెలవు పై మల్లాపూర్ లో ఉన్న తల్లిదండ్రులకు వద్దకు వచ్చి ఇక్కడే ఉన్నాడు. శుక్రవారం మల్లాపూర్ - గుండంపల్లి మార్గ మద్యంలో ఉన్న లింగన్న చెరువు ప్రాంతంలో పశువుల కాపరికి సహాయకుడిగా వెళ్లిన బాలుడు ఆచూకీ మిస్సింగ్ అయ్యాడు. అతనికి కోసం వెతుకుతున్న క్రమంలో చెరువు ఒడ్డు పైన బాలుడి బట్టలు, చెప్పులు కనిపించడంతో చెరువులో దిగి గల్లంతయినట్లు స్థానిక పోలీసులు అనుమానిస్తున్నారు. బాలుడి ఆచూకీ కోసం గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు చెరువులో గాలింపు చర్యలు చేపడుతున్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చలో బస్తీచలో కార్యక్రమం..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 18

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గావ్ చలో బస్తీచలో చౌటుప్పల్ మున్సిపాలిటీ14 వార్డులో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయస్వామి గుడి లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి ముత్యాలమ్మ గుడిలో గుడి శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గావు చలో బస్తీ చలో ప్రోగ్రాం ఇన్చార్జి కాసుల వెంకటేశం గౌడ్,కట్ట కృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, ఉడుగు శ్రీశైలం గౌడ్, ఉష్కాగుల నాగరాజు, చెన్నగోని శివప్రసాద్, కంచర్ల నవీన్ ,కొత్త సాయి గణేష్ ,సన్నీ,శ్యామల శ్యామ్,మిత్రులు తదితరులు పాల్గొన్నారు...

## UPI లావాదేవీలపై

## జీఎస్టీ అవాస్తవం.. ఖండించిన ఆర్థిక మంత్రిత్వ శాఖ

యూపీఐ(యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్) లావాదేవీలపై జీఎస్టీ విధించబోతున్నారంటూ వచ్చిన వార్తలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఖండించింది. రూ.2000 పైబడి జరిపే లావాదేవీలపై జీఎస్టీ వేసేందుకు కేంద్రం సిద్ధమవుతోందంటూ వచ్చిన వార్తలు పూర్తి అవాస్తవం అని పేర్కొంది. యూపీఐ చెల్లింపులపై జీఎస్టీ అంటూ కొన్ని వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నేపథ్యంలో ఈ ప్రకటన విడుదల చేసింది కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ. యూపీఐ(యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్) లావాదేవీలపై జీఎస్టీ విధించబోతున్నారంటూ వచ్చిన వార్తలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఖండించింది. రూ.2000 పైబడి జరిపే లావాదేవీలపై జీఎస్టీ వేసేందుకు కేంద్రం సిద్ధమవుతోందంటూ వచ్చిన వార్తలు పూర్తి అవాస్తవం అని పేర్కొంది. యూపీఐ చెల్లింపులపై జీఎస్టీ అంటూ కొన్ని వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నేపథ్యంలో ఈ ప్రకటన విడుదల చేసింది కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.

# ఎంత ప్రయత్నించినా సక్సెస్ కాలేకపోతున్నారా.

## ఈ లక్షణాలు మీలో ఉన్నాయో లేదో చూసుకోండి..



తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 18

మనకు తెలియకుండానే చాలా అలవాట్లు మన జీవితంలో సక్సెస్ కాలేకుండా అడ్డుకుంటాయి. వీటిని సీరియస్ గా తీసుకోలేకపోతే అవే ఒకరోజు పెను భూతాలుగా మారి మన జీవితాల్ని అగాథంలో తోసేస్తాయి. మీరు ఎంత ట్రై చేసినా జీవితంలో ఎదగలేకపోతుంటే కచ్చితంగా ఈ పది అలవాట్లలో కొన్ని మీకు అవాంతరాలుగా మారుతుంటాయి. ఈ లక్షణాలు మీలో ఉన్నాయో లేదో ఇప్పుడే తెలుసుకోండి..ఒక వ్యక్తి మంచి శారీరక ఆరోగ్యాన్ని కలిగి ఉండాలనుకుంటే, వారు మద్యం, ధూమపానం జంక్ ఫుడ్ లకు ఖచ్చితంగా దూరంగా ఉండాలి. తన జీవితం విజయవంతం కావాలంటే అతను 10 చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. చెడు అలవాట్లు ఒక వ్యక్తి వ్యక్తిగత వృత్తిపరమైన అభివృద్ధిలో అడ్డంకులను సృష్టిస్తాయి. ఇది వారి లక్ష్యాలను సాధించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. అంతేకాదు మానసికంగానూ కుంగిపోయేలా చేస్తుంది. అందుకే ఈ అలవాట్లను ముందు నుంచి అదుపులో పెట్టుకుంటే ఎన్నో విధాలుగా మీ సక్సెస్ కు కారణమవుతుంది.1. క్రమశిక్షణ లేకపోవడం:లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణ చాలా అవసరం. ప్రయత్నాలలో స్థిరత్వం, ప్రణాళికలను అనుసరించడానికి క్రమశిక్షణ ముఖ్యం. లేకపోతే, ఒక వ్యక్తి ఎప్పటికీ దీర్ఘకాలిక లక్ష్యాలుగానే ఉండిపోతాయి.2. వాయిదా వేయడం:వాయిదా వేయడం వల్ల పని దాని తాలూకా ఫలితం రెండూ ఆలస్యం అవుతాయి. "తర్వాత చూసుకుందాంలే " అనే అలవాటు మానుకోవాలి. "ఇప్పుడే చేసేద్దాం" అని అనే అలవాటు అలవర్చుకోవాలి. ఇది ప్రజలు తమ పనులు, సవాళ్లను వెంటనే పరిష్కరించకుండా నిరోధిస్తుంది. విజయం వైపు వారి ప్రయాణాన్ని అడ్డుకుంటుంది.3. ఓటమి భయం:తప్పులు చేస్తామనే భయం ఒక వ్యక్తిని స్తంభింపజేస్తుంది. రిస్క్ తీసుకోకుండా లేదా అవకాశాలను చేజిక్కించుకోకుండా నిరోధిస్తుంది. వైఫల్యానికి భయపడే వ్యక్తులు పనిచేయరు. పైకి ఎదగలేరు కూడా. వారు ఓటమి నుంచి నేర్చుకునే అనుభవాన్ని కూడా కోల్పోతారు.4. సెల్ఫ్ డౌట్:ప్రతికూల ఆలోచన, ఆత్మవిశ్వాసం లేకపోవడం మన సామర్థ్యాల గురించి నిరంతరం సందేహ పడటం. అవతలి వారే మనకన్నా అన్నింట్లో గొప్పగా ఉన్నారని ఫీలవడం వంటి లక్షణాలు కూడా అవకాశాలను కోల్పోవడానికి దారితీస్తాయి.5. పరధ్యానాలు:సోషల్ మీడియాను అధికంగా ఉపయోగించడం లేదా అనవసరమైన అంతరాయాలు ఒక వ్యక్తిని ముఖ్యమైన లక్ష్యాల నుండి దూరం చేస్తాయి. ఇది ప్రొడక్టివిటీని తగ్గిస్తుంది. ఆ వ్యక్తి జీవితంలో పురోగతిని అడ్డుకుంటుంది.6. లక్ష్యాల్లో స్పష్టత లేకపోవడం:స్పష్టమైన, నిర్దిష్ట లక్ష్యాలు లేకుండా, విజయానికి దిశ మార్గం స్పష్టంగా ఉండదు. అస్పష్టమైన లక్ష్యం గందరగోళానికి వృథా ప్రయత్నానికి దారి తీస్తుంది. ఇది కొనసాగితే అర్థవంతమైన ఫలితాలను సాధించడం చాలా కష్టం.7. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం:తగినంత నిద్ర లేకపోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం, వ్యాయామం లేకపోవడం వంటి చెడు ఆరోగ్య అలవాట్లు శారీరక మానసిక శక్తి స్థాయిలను తగ్గిస్తాయి. ఇవి ఒక వ్యక్తి పనితీరును బాగా ప్రభావితం చేస్తాయి.8. బాధ్యతల నుండి తప్పించుకోవడం:బాధ్యత తీసుకోకుండా ఉండే వ్యక్తులు తమ లక్ష్యాలను ఎప్పటికీ సాధించలేరు. సవాళ్లను అధిగమించడానికి వ్యూహాలను అనుసరించడానికి వ్యక్తిగత బాధ్యత చాలా ముఖ్యమైనది.9. కొత్తదనం లేకపోవడం:ఒక వ్యక్తి సంప్రదాయవాదంగా ఉంటూ, మారుతున్న కాలానికి అనుగుణంగా తనను తాను నవీకరించుకోకపోతే, అతను తన లక్ష్యాలను సాధించలేడు. మీరు కొత్త సాంకేతిక పరిజ్ఞానం, కొత్త వ్యూహాలు మొదలైనవి నేర్చుకోవాలి. వాటిని ఉపయోగిస్తుండాలి.10. తగినంత విశ్రాంతి తీసుకోకపోవడం:ఎల్లప్పుడూ తమ లక్ష్యాల వైపు పరిగెడుతూ విశ్రాంతి తీసుకోని వ్యక్తులు తమలో కొత్తదనాన్ని కోల్పోతారు. తమ లక్ష్యాలను సాధించడంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఒక వ్యక్తి ఈ 10 అలవాట్లను మార్చుకుంటే, అతను జీవితంలో తన లక్ష్యాన్ని సాధించడం ఖాయం.తిరుమల శంకర్

# భారత్ పెస్ట్ కేమ్ పరిశ్రమ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు





## - సరసమైన ధరలకు ఎరువులు, విత్తనలను అందించాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 18 రైతులకు సరసమైన ధరలకు ఎరువులను అందించాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు.శుక్రవారం మందోళ్ల గూడెం రెవెన్యూ పరిధిలోని భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిర్వహించిన రైతు అవగాహన సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... రైతులకు సరసమైన ధరలకు ఎరువులను అందిస్తు వ్యవసాయంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమను ఆయన అభినందించారు. అనంతరం భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ బాబ్జి మాట్లాడుతూ రైతులను రాజుగా చేయడం కోసం భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు అందిస్తున్నామన్నారు.భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఉత్పత్తి చేసిన ఎరువులు విత్తనాలను నేరుగా రైతులకు సరఫరా చేస్తామని చెప్పారు. నాణ్యమైన విత్తనాలు అందించడం తోపాటు రైతుల పొలాలలో వెళ్లి ఉచిత భూసార పరీక్షలు చేపట్టి అవసరమైన విత్తనాలను రైతులకు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైట్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, చిన్న కొండూరు మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లావాదేవీల్లో జాగ్రత్తలు

## తప్పనిసరి.. పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ.

భారతదేశంలోని బ్యాంకింగ్ రంగంలో ప్రస్తుతం డిజిటల్ విప్లవం కొనసాగుతుంది. ముఖ్యంగా నోట్ల రద్దు తర్వాత తీసుకొచ్చి యూపీఐ చెల్లింపులు కారణంగా లావాదేవీల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అయితే బ్యాంకు ఖాతా నిర్వహణలో చేసే కొన్ని తప్పుల వల్ల ఆదాయపు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతా నిర్వహణలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం.దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది.మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.


## ఈ కారుతో సౌకర్యవంతమైన ప్రయాణం..

## వోక్స్‌వ్యాగన్ టిగువాన్ నయా ఎడిషన్ లాంచ్..! వీడియో

భారతదేశంలో బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లతో ప్రీమియం కార్ల అమ్మకాలు కూడా అధికంగా ఉంటాయి. పిండి కొద్దీ రొట్టె అనే చందాన సొమ్ము బట్టి కార్‌లోని ఫీచర్లు ఉంటాయి. ముఖ్యంగా ప్రీమయం కార్లు అంటే టక్కున గుర్తొచ్చే వోక్స్‌వ్యాగన్ తన టిగువాన్ కారులో ఆర్ లైన్ పేరుతో నయా ఎడిషన్ లాంచ్ చేసింది. ఈ కారు ఎలా ఉందో? టీవీ-9 ప్రతినిధి స్వయంగా రివ్యూ చేశారు. ఆ రివ్యూ విశేషాలను ఓ సారి తెలుసుకుందాం.

భారతదేశంలో ప్రీమియం కార్ల ప్రియులు వోక్స్‌వ్యాగన్‌కు సంబంధించిన టాప్-లైన్ ప్రీమియం ఎస్‌యూవీ వోక్స్‌వాగన్‌కు టిగువాన్ అప్‌డేట్ వెర్షన్ కోసం చాలా రోజులుగా వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వోక్స్‌వ్యాగన్ కంపెనీ తన అప్‌డేటెడ్ వెర్షన్ వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను విడుదల చేసింది. రూ.49 లక్షల ప్రారంభ ధరతో రిలీజ్ చేసిన ఈ కారు దూరప్రయణాల్లో ఎలాంటి అనుభూతినిస్తుందనే విషయాన్ని ఓ ప్రత్యేక వీడియో ద్వారా చూద్దాం..

వీడియో చూడండి..ఉదయపూర్ నుంచి జైపూర్ వరకు 400 కిలోమీటర్లకు పైగా ప్రయాణంలో టీవీ9 బృందం వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను ఎంచుకుంది. ఈ కారులోని క్లైమేట్ కంట్రోల్ ఫీచర్ 42-43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత మధ్య కారు లోపల సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా కారులో ఉన్న ఏడీఎస్, మల్టీ డ్రైవ్ మోడ్ కారణంగా గంటకు 100 కి.మీ వేగంతో ఈజీగా దూసుకుపోవచ్చు.వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్ ఎస్‌యూవీ 2 లీటర్ ఇంజిన్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 204 హెచ్‌పీ, 320 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మీరు కారు యాక్సిలరేటర్ నొక్కిన వెంటనే లీనియర్ పవర్ పొందిన వెంటనే పికప్ మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ కారుకు సంబంధించిన పూర్తి రివ్యూ ఈ కింది వీడియోలో చూసేయండి..



## లావాదేవీల్లో జాగ్రత్తలు

## తప్పనిసరి.. పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ

భారతదేశంలోని బ్యాంకింగ్ రంగంలో ప్రస్తుతం డిజిటల్ విప్లవం కొనసాగుతుంది. ముఖ్యంగా నోట్ల రద్దు తర్వాత తీసుకొచ్చి యూపీఐ చెల్లింపులు కారణంగా లావాదేవీల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అయితే బ్యాంకు ఖాతా నిర్వహణలో చేసే కొన్ని తప్పుల వల్ల ఆదాయపు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతా నిర్వహణలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం.దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది.మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు. మీ పొదుపు ఖాతాలో డబ్బు ఉంచుకోవడం పూర్తిగా చట్టబద్ధమైనదే అయినప్పటికీ నియంత్రణా సరిహద్దుల్లోనే ఉండటం చాలా ముఖ్యం. ఆదాయ పత్రాలకు మద్దతు లేకుండా అకస్మాత్తుగా పెద్ద మొత్తాలు రావడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. సురక్షితంగా ఉండటానికి ఆదాయ వనరుల స్పష్టమైన వివరాలను మీ వద్ద ఉంచుకోవాలి. అవసరమైనప్పుడు మీ పన్ను రిటర్న్‌లలో ఎల్లప్పుడూ అధిక విలువైన లావాదేవీలను వెల్లడించడం మంచిది.